# పోలవరం భవిష్యత్తు ప్రశ్నార్థకం



**వేంపల్లె, జూన్ 18, ప్రభాతవార్త :**

పోలవరం ప్రాజెక్టు భవిష్యత్తు ప్రశ్నార్థకం అవడం దురదృష్టకరమని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు కేంద్రంలోని మోదీ ప్రభుత్వ నిర్లక్ష్యం, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, జగన్ ప్రభుత్వాల అసమర్థత, చేతికానితనంతో ఈ దుస్థితి వచ్చిందన్నారు. ఇది బహుళార్థక సాధక ప్రాజెక్టు అని, 7.20లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు, 10.13లక్షల ఎకరాల స్థిరీకరణ, 960మెగా వాట్ల జల విద్యుదుత్పత్తి, తదితర ప్రయోజనాలు ఉన్నాయన్నారు. విభజన చట్టంలోని సెక్షన్ 90 ప్రకారం జాతీయప్రాజెక్టు అయిన పోలవరంను పూర్తి చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. ఈ బాధ్యతను మోదీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాజెక్టు పూర్తి చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.


వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 19 జూన్ 2024


## టమోటా ధరలు

# సెంచురీకి చేరువులో...

**మదనపల్లెలో కిలో రూ.80**

**మదనపల్లె, జూన్ 18 ప్రభాతవార్త :**

టమోటా ధరలు సెంచరీకి చేరువుకు చేరుకొంటున్నాయి. మంగళవారం మదనపల్లె మార్కెట్‌యార్డులో కిలో మొదటి రకం టమోటా కిలో రూ.80లు ధర పలికింది. గత 20 రోజులుగా టమోటాకు ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి. మార్కెట్‌యార్డుకు 457 మెట్రిక్ టన్నులు టమోటాలు వచ్చాయి. మొదటిరకం పదికేజీల టమోటాబాక్స్ రూ.690 నుంచి 800ల వరకు ధరలు పలికాయి. రెండవ రకం రూ.500నుంచి 680ల వరకు ధరలు పలికాయి. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఉండడం వల్లే ధరలు పెరిగాయలని వ్యాపారస్తులు చెబుతున్నారు. టమోటా ఉత్పత్తి కూడా తక్కువుగా ఉండడం వల్లే ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు. ఇన్నాళ్ళు ధరలు లేక నష్టాలు చవిచూసిన రైతాంగానికి ధరలు పెరగడంతో రైతులు లాభాల బాటలో పయనిస్తున్నారు. ఇవే ధరలు నెల రోజులు పాటు ఉంటే రైతులు అప్పుల బాద నుంచి గట్టు ఎక్కగలరని చెబుతున్నారు. రాష్ట్రంలోనే మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డు వ్యాపార లావాదేవీలకు పేరు పొందింది. ఇక్కడి నుంచి మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిస్సా, కర్నాటక, తెలంగాణ, మద్యప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ప్రధాన నగరాలకు ఎగుమతి చేస్తారు. టమోటా వ్యాపార లావాదేవీలతో మార్కెట్‌లో వేలాదిమంది కూలీలు జీవనం పొందుతున్నారు.



# ప్రభుత్వ శాఖలలో సేవలను విస్తృతం చేయాలి

– ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి – జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

**రాయచోటి, జూన్ 18, ప్రభాతవార్త:**

ప్రభుత్వ శాఖలలో ప్రజలకు అందించే రోజు వారి సేవలను విస్తృతం చేయడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో గ్రామ వార్డు సచివాలయ సేవలు, ఈ సర్వీసెస్ పెండింగ్ పేమెంట్స్, ఎన్ఆర్ఈజీఎస్, తాగునీరు, జల్‌జీవన్ మిషన్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, రెవెన్యూ సర్వీసులు, భూ సేకరణ, సివిల్ సప్లై తదితర అంశాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం 5 ఫైల్స్‌పై సంతకాలు చేశారని అలాగే సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించారని వీటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్నా క్యాంటీన్లు ఉన్నాయో వాటి పరిస్థితిపై ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక సిద్ధం చేయాలని వంద రోజుల లోపు పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అమలు చేస్తున్న సేవలను పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో అవసరమైన కుటుంబాలకు ఉపాధి హామీ పనులను తప్పకుండా కలినపంచాలని గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే కె.వి.పల్లి, పీలేరు, వాయల్పాడు గాలివీడు తదితర మండలాల్లో ఎంపీడీవోలు ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాలను తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో సందర్శించి లేబర్ బడ్జెట్ జనరేషన్‌ను మెరుగుపరచాలని సూచించారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా జల్‌జీవన్ మిషన్ కింద గుర్తించిన అవసరమైన పనులను వెంటనే ప్రపారంభించాలన్నారు. రెవెన్యూ అంశాలకు సంబంధించి మ్యుటేషన్ వాటి కరెక్షన్లు, ట్రాన్సాక్షన్స్ అంశాలలో క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి పారదర్శకంగా ఎలాంటి ఫిర్యాదులు అభియోగాలు లేకుండా పరిష్కరించాలని తహసీల్దార్లు, ఆర్డీవోలకు సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్ఓ సత్యనారాయణరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



# వర్షపు నీరు నిల్వ లేకుండా చేస్తాం

– కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్



**కడప కార్పొరేషన్, జూన్ 18, ప్రభాతవార్త:**

కడప నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచి రోడ్లపై వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా వై.జంక్షన్ అప్సరా రోడ్డు, పుష్పగిరి స్కూల వద్ద గల కల్వర్టు, గురుకుల విద్యాపీఠ్ స్కూల్‌లను శానిటేషన్ ఇంజినీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. అప్సరా రోడ్డు మోర్ సూపర్ మార్కెట్ వద్ద నీరు నిలిచి ఉండడం గమనించిన కమిషనర్ డ్రైన్ లెవెల్స్ పరిశీలించాలని అదే విధంగా డ్రైన్ నందు సిల్ట్ తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అప్సరా జంక్షన్ వద్ద ఉన్న వినాయకుడి గుడి పక్కన డ్రైన్ వెడల్పు చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సర్కిల్ నుంచి పుష్పగిరి స్కూలు వెళ్తున్న స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ పరిశీలించి నీటి ప్రవాహం పెరిగేందుకు పైపు కల్వర్టు వద్ద ట్రెంచ్ తీయించే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. డిస్పోజల్ పాయింట్ వద్ద కల్వర్టు ఏర్పాటు కోసం ప్రణాళికను వెంటనే సిద్ధం చేయాలని అధికారులకు చెప్పారు. సంవత్సరానికి ఒక సారి స్ట్రాం వాటర్ డ్రైన్‌కి సంబంధించి పూడికలు తీయించే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ విభాగాధికారులను ఆదేశించారు. గురుకుల విద్యాపీఠ్ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వెంటనే షిఫ్ట్ చేయాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాత్రి కురిసిన వర్షం కారణంగా రోడ్లపై నీరు నిల్వ ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగేంద్ర, హార్టికల్చర్ అధికారి అనిల్‌కుమార్, ఎంహెచ్ఓ డా.ఎం.చంద్రశేఖర్, ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరు ధనలక్ష్మి, ఏఈ స్వరూప, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో

# హోంగార్డుల సేవలు అభినందనీయం

– ఇదే స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలందించండి

– రాయలసీమ రీజనల్ హోంగార్డ్స్ కమాండెంట్ మహేష్‌కుమార్

**కడప క్రైం, జూన్ 18, ప్రభాతవార్త:**

ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో హోంగార్డుల సేవలు అభినందనీయమని రాయలసీమ హోం గార్డుల కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కడప సబ్ డివిజన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డులకు వెల్ఫేర్ మీటింగ్ స్థానిక ఉమేష్ చంద్ర కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ హోంగార్డు కమాండెంట్ మహేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని హోంగార్డులకు పిలుపునిచ్చారు. మెడికల్ బిల్స్‌ను ప్రతి ఒక్క హోంగార్డు అవసరమైనప్పుడు ఉపయోగించుకోవాలని సూచించారు. వారి ఆరోగ్య విషయాలపై శ్రద్ధ కూడా వహించాలన్నారు. విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరచుకోవాలని పలు సూచనలు చేశారు. హోంగార్డుల సంక్షేమంలో భాగంగా పలు చర్యలు తీసుకుంటున్నామని కమాండెంట్ మహేష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీశైలరెడ్డి, హోంగార్డులు పాల్గొన్నారు.




# మారని అధికారుల తీరు




ప్రభుత్వ కార్యాలయాల్లో తొలగని వైసీపీ గుర్తులు

**ఖాజీపేట, జూన్ 18, ప్రభాతవార్త:**

ఖాజీపేట మండలంలో అధికారుల తీరు ఏ మాత్రం మారడం లేదు. ప్రభుత్వం మారిని వారి వ్య వహారిక తీరును మార్చుకోవడం లేదు. గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన విధంగానే అధికారులు వ్యవ హరిస్తున్న తీరుపై పలువురు పెదవి విరుస్తున్నారు. మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఇంకా గత ప్రభుత్వ వాసనలే ఉన్నాయి. సచివాలయం-1లో కార్యాలయం పేరును సూచిస్తున్న బోర్డుపై ఇంకా మాజీ ము ఖ్యమంత్రి జగన్ బొమ్మనే దర్శనవిస్తోంది. అలాగే కార్యాలయంలో పలు పథకాలకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలపై సైతం జగన్ ఫోటో ఉండటాన్ని స్థానికులు కొందరు వ్యతిరేకిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఇంకా గత ప్రభుత్వ గుర్తులే దర్శనమిస్తున్నాయి. కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రికి సంబంధించి ముద్రించిన ఫోటోలు దర్శనమిస్తున్న బోర్డులను తొలగించి కొత్తవాటిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి




4లో


# హోంశాఖ మంత్రి అనితను కలిసిన డాక్టర్ రాజశేఖర్



**బద్వేలు అర్బన్ ,జూన్ 18 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను మంగళావారం బద్వేలు టీడీపీ నాయకులు డాక్టర్ రాజశేఖర్ విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ దళిత మహిళకు హోంమంత్రి పదవిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇవ్వడం హర్షనీయమన్నారు. అనిత వాక్చాతుర్యాన్ని మరియు ఆమెలోని ధైర్యాన్ని గమనించే ఆయన ఆమెను ఈ పదవికి ఎంపిక చేయడం శుభపరిణామమని రాబోయే రోజులలో ఆయన పాలన ఎంత అర్థవంతంగా ఉంటుందో చెప్పడానికి ఇదొక మచ్చుతునక అన్నారు. ఇందుకు దళితులంతా ఆయనకు రుణపడి ఉంటారని అలాగే రాష్ట్రంలో ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలు చేపట్టకుండా హోంమంత్రి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

## అభివృద్ధికి పలువురు విరాళం

**బద్వేలు అర్బన్ ,జూన్ 18 ప్రభాతవార్త :**



పట్టణంలోని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ నాగరాజ మరియు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్యవైశ్య స్మశాన వాటిక అభివృద్ధి కార్యక్రమానికి పలువురు దాతలు ముందుకు వచ్చి తమవంతు సహాయ సహకారాలు అందించడం వలన స్మశాన వాటికలో అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్మశాన వాటికకు పరిటాల వెంకట సుబ్బయ్య రూ.10,116/లు, పబ్బతి సత్ యనారాయణ రూ.10,116, దర్శి సుబ్బరాజా రూ.10,116/-లు, చిప్పగిరి ఆంజనేయులు రూ.10,116/-లతో పాటు మరికొంతమంది ముందకు వచ్చి వారి వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు. మంగళవారం పలువురు దాతలు హామీ ఇచ్చిన విరాళాలను ఆర్యవైశ్ య వర్తక సంఘం కమిటి మెంబర్ సముద్రాల పుల్లయ్యకు అందించారు. ఆర్యవైశ్య స్మశాన వాటికలో అవసరమైన అభివృద్ధి చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహకరించడం సంతోషకరమన్నారు. అందరి సహాయ సహకారాలతో శ్రీ కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్‌ను అభివృద్ధి చేస్తామన్నారు.



# పెన్షన్ పెంపు హర్షణీయం



**బద్వేలు అర్బన్, జూన్ 18 (ప్రభాతవార్త) :**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన రోజే పెన్షన్‌దారులకు రూ.4వేలు ఇస్తామని ప్రకటించారని టీడీపీ జిల్లా వాణిజ్యవిభాగం జనరల్ సెక్రటరీ, మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కనమర్లపూటి ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన రోజే ముఖ్యమైన ఐదు పథకాలపై మొదటి సంతకం చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వికలాంగులు, వితంతువులు, వృద్దులకు పెన్షన్ల విషయంలో వైసీపీ ఇచ్చిన దానికంటే అధనంగా ఇస్తానని చెప్పిన మాట ప్రకారం మొదటిరోజే వారికి వరాలజల్లు కురిపించారని, ఇంటివద్దకే రూ.4 వేలు పెన్షన్ పంపిణీచేసేలా 1వ తేదినుంచి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఉద్యోగాల విషయంలో వెనకడుగు వేయకుండా మెగా డిఎస్సీపైన సంతకం చేశారన్నారు. వైసీపీ వెయ్యి రూపాయలు పెన్షన్ ఇచ్చేందుకు నాలుగు సంవత్సరాలు పడితే ఒకేసారి చంద్రబాబునాయుడు వెయ్యి రూపాయలు పెంచి వరాలు కురిపించారన్నారు. ప్రజలు చంద్రబాబుపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పరిపాలన సాగుతుందని 5 కోట్లమంది ప్రజలు చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలనే పట్టుదలతో ఉండి వారు పరిపాలన చేసేలా ప్రజలు ఆశీర్వదించారన్నారు. రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ది చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.

**చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ది సాధ్యం :**

రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ది చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ సీనియర్ నాయకులు, ప్రముఖ కాం ట్రాక్టర్ ఈగ సుబ్బారెడ్డి అన్నారు. గడిచిన 5 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ది శూన్యమన్నారు. టీడీపీ పరిపాలనలో నిరుపేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల పక్షాన నిలుస్తుందన్నారు. యువగళం పాదయాత్రలో లోకేష్ ప్రజలకు ఇచ్చిన హామీలు తూ.చ. తప్పక అనతికాలంలోనే ప్రవేశపెట్టిప్రజల మన్ననలు పొందుతారని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే ఐదు హామీలపై సంతకాలు చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. ముఖ్యంగా వృద్దులు, వికలాంగులకు రూ.4వేలు పెన్షన్, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, మెగా డిఎస్సీ, అన్న క్యాంటిన్, స్కిల్ సెన్సెస్ ప్రక్రియ ఏర్పాటుపై హామీ ఇచ్చారు. తాను ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చేవిదంగా చంద్రబాబు ముందుకు వెళతారన్నారు. రాబోయే రోజులలో రాష్ట్రంలో కూటమి ప్రజలకు సువర్ణ పాలన అందించేందుకు అడుగులు వేస్తుందన్నారు.



## బస్సు హెల్పర్‌పై దాడి కేసులో ముగ్గురు అరెస్ట్

– పరారీలో ఏఎస్సై ఏఆర్ హెడ్ కానిస్టేబుల్

**కడప క్రైం, జూన్ 18, ప్రభాతవార్త:**

కడప నగరంలోని వన్‌టౌన్ పీఎస్ పరిధిలో ఆర్టీసీ పాత ఆసుపత్రి ఆవరణలో 2023 డిసెంబరు 30న హెల్పర్ డి.ప్రసాద్‌పై కె.రవికుమార్, కె.కిశోర్‌కుమార్‌లు మరో ఐదుగురితోకలిసి దాడి చేసిన సంఘటనలో సోమవారం రాత్రి ముగ్గురిని అరెస్టు చేసినట్లు సీఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ సంఘటనలో అరెస్టు అయిన వారిలో రవికుమార్, ప్రశాంత్, మునీంద్రలు ఉన్నారు. ఇంకా ఈ కేసులో నిందితులైన అన్నదమ్ములు వరప్రసాద్ అలియాస్ ప్రసాద్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ విజయకుమార్, ఏఎస్సై భాస్కర్‌తో పాటు కిశోర్‌కుమార్‌లు పారారీలో ఉన్నారు. నిందితుల కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టామని వారిని త్వరలో అరెస్టు చేస్తామని సీఐ వెల్లడించారు.


## ప్రధాన కాలువ నిర్మాణం ఆలస్యంతో
# కడప కోర్టు ప్రాంగణం జలమయం

– కడప బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆరోపణ

**కడప లీగల్, జూన్ 18, ప్రభాతవార్త:**

కడప నగరంలోని జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న ప్రధాన మురుగు నీటి కాలువ నిర్మాణాన్ని కడప కార్పొరేషన్ అధికారులు తీవ్ర జాప్యం చేయడంతో ఇటీవల కురిసిన వర్షానికి నీరంతా జిల్లా కోర్టు ఆవరణలో నిలిచిపోయిందని కడప బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.గుర్రప్ప నాయుడు ఆరోపించారు. ఫలితంగా న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కోర్టు పరిసర ప్రాంతాల్లో నిలిచిన వర్షపు నీటిని ఆయనతో పాటు సీనియర్ న్యాయవాది పటాన్ మహ్మద్ అలీఖాన్, ఇతర న్యాయవాదులు, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ మాట్లాడుతూ ప్రధాన కాల్వ నిర్మాణాన్ని కార్పొరేషన్ అధికారులు త్వరితగతిన పూర్తి చేసి సమస్యలను తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్టీసీ బస్టాండు నఉంచి కోటిరెడ్డి జంక్షన్ వరకు నీరు నిల్వడం ఆ నీరు కూడా జిల్లా కోర్టులోకి చేరడం జరుగుతోందన్నారు. వెంటనే కాలువ నిర్మాణం పూర్తి చేయని పక్షంలో మరింత అసౌకర్యం, ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## హనుమంతునికి ప్రత్యేక పూజలు



**బద్వేలు అర్బన్ ,జూన్ 18 ప్రభాతవార్త :**

పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి అభిషేకం, సిందూరం అర్చన, ఆకుపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలుగా తులసి వెంకటశివ నారాయణ,సతీమణి ఇందుమతి, నూకల వెంకటేశ్వర్లు సతీమణి తులసి, గొల్లమందల వేణుగోపాల రామక్రిష్ణ, సతీమణి శ్రీదేవి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే అభయాంజనేయ స్వామి వారిని పలువురు భక్తులు, భక్తి, శ్రద్దలతో స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయనిర్వాహకులు వివి.రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వరస్వామి దేవస్థానం భూములు
# కౌలువేలం ద్వారా రూ 8.8లక్షలు ఆదాయం



**రాజుపాళెం, జూన్ 18, ప్రభాతవార్త**

మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలోని శ్రీసోమేశ్వరస్వామి దేవస్థానం భూముల కౌలువేలంపాట ఇఒ. రామచంద్రాచార్యులు ఆద్వర్యంలో దేవస్థానంలో మంగళవారం నిర్వహించిన భూముల కౌలువేలం పాట ద్వారా రూ.8లక్షల8వేలు ఆదాయం వచ్చినది. ఈ వేలంపాటలో దేవస్థానంనకు చెందిన 178 ఎకరాలభూమిని ఒక సంవత్సర ం కౌలుకుగాను 42 మంది రైతులుపాల్గొని దేవాదాయధర్మాదాయశాఖ షరతులకు లోబడి కౌలుకు తీసుకోవటం జరిగినది. గత ఏడాది కౌలువేసుకున్న రైతులు వర్షాలులేక విత్తం వేయలేదని పంటసాగుచేయలేదని మందస్తుగా కౌలుడబ్బు చెల్లించామని నష్టపరిహారం లేదు, పంటసాగుచేయక నష్టపోయామని మాకు పరిష్కారం చూపాలని కొందరు రైతులు ప్రశ్నించటంతో కొద్దిసేపు వేలంపాటకు అంతరాయం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ నరశింహ్మాసింగ్, జూనియర్ అస్టింట్ రంగేష్‌రెడ్డి, టిడిపి నాయకులు బాష, రైతులు, ఆలయ పండితులు తదితరులు పాల్గొన్నారు.

## 5ట్రాక్టర్లు, జేసీబి స్వాధీనం



**దువ్వూరు, జూన్ 18, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో గల దేవస్థానం భూముల్లో అక్రమంగా మట్టిని తరలిస్తున్న 5ట్రాక్టర్లను, జేసీబీని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి గత నెల 10, 11వ తేదీలలో ఇడమడక లోని చెన్నకేశవ స్వామి దేవస్థానం భూముల్లో అక్రమంగా సుద్ద మట్టిని తరలిస్తుండగా సర్పంచ్ ఫోటోలు, వీడియోలతో సహా దేవదాయ శాఖ అధికారులకు సర్పంచ్ నరసమ్మ ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదులో గుర్తు తెలియని వ్యక్తులుగా పేర్కొంటూ ట్రాక్టర్‌లకు గల నెంబర్లను తెలిపింది. దీంతో దేవదాయ శాఖ అధికారి సుజయ శీల అక్రమ మట్టి తరలింపుపై ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు అక్రమంగా మట్టిని తరలించిన 5ట్రాక్టర్లను, జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## విద్యుత్ ఘాతానికి వ్యక్తి మృతి

**రైల్వేకోడూరు,జూన్ 18,ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు మండలంలోని బొజ్జవారిపల్లె గ్రామానికి చెందిన అరటి రైతు విద్యుత్ తీగలు తగులుకొని మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.ఇతనికి అరటి తోట మూడు ఎకరాలు ఉందని అయితే తెల్లవారు జామున నీరు పొలానికి వేయాలని ఉద్దేశంతో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలగానే అక్కడిక్కడ మృతి చెందాడు. మృతుడికి ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు. కుటుంబ యజమాని మృతి చెందడంతో ఆ కుటుంబం కన్నీటి పర్యవంతమైంది.

## టైలరింగ్ వృత్తిలో మహిళలు రాణించాలి

**రైల్వేకోడూరు,జూన్ 18,ప్రభాతవార్త:**

సమాజంలోని మహిళలు టైలరింగ్ శిక్షణ ద్వారా అభివృద్దిలోకి రాణించవచ్చని గ్లోబల్ సర్వీస్ నిర్వహకుడు ప్రార్ధసారథి తెలిపారు.మంగళవారం గ్లోబల్ ట్రస్ట్ ద్వారా మహిళలకు ప్రత్యేక శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. అదే విధంగా వృత్తిలో అధునాతన నైపుణ్యత మెలకువలు నేర్పించేందుకు సిద్దంగా ఉన్నామని ఇప్పటికే వందలాదిమంది మహిళలకు టైలరింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి,వారి అభ్యున్నతికి కృషి చేశామని ప్రార్ధసారథి తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోఆర్డినేటర్ భావన్,ట్రైనర్ పాలింకోట పద్మావతి తో పాటు మహిళలు పాల్గొన్నారు.




# వ్యాక్సింగ్ ఇంట్లోనే ఇక !

**దీర్ఘ కాలం పాటు అవాంఛిత రోమాలు రాకుండా ఉంటాయని చాలామంది వ్యాక్సింగ్ చేయించుకుంటారు. కానీ అన్నిసార్లూ పార్లర్‌కి వెళ్లడం కుదరకపోవచ్చు. ఇంట్లోనే చేసుకుందామంటేనేమో.. వాక్స్ ఆరిపోతోంటే పదే పదే వేడిచేయడం దగ్గర్నుంచి పూర్తయ్యాక ఆ పాత్రని శుభ్రపరచడం వరకు పెద్ద తతంగంలా తోస్తుంది. కానీ ఈ ప్రక్రియనూ సులువు చేస్తూ కొన్ని మార్గాలున్నాయని తెలుసా?**

**పెదాల కోసం...** పెదవి పైభాగం, కనుబొమలకీ వ్యాక్స్ చేయించు కుంటారా? అయితే వాటికోసం ప్రత్యేకంగా వ్యాక్సింగ్ స్ట్రిప్స్ ఉన్నాయని తెలుసా? వీటిని కావాల్సిన ప్రదేశంలో అతికించుకుని, కొద్దిసేపయ్యాక లాగేస్తే సరిపోతుంది. చిన్నగా ఉంటాయి కాబట్టి, ఇబ్బందీ ఉండదు. పైగా కూల్ వ్యాక్స్ కాబట్టి, కాలుతుందన్న భయమూ అక్కర్లేదు. వ్యాక్సింగ్ పెన్ అయినా ఉత్తమ ఎంపికే! దీన్ని కాసేపు వేడినీటిలో వేసి ఉంచితే.. లోపలి పదార్థం సులువుగా బయటకు వచ్చేలా తయారవుతుంది. కావాల్సిన ప్రదేశంలో రాసి, స్ట్రిప్‌తో లాగేస్తే సరి. పై పెదవి, కనుబొమలు, గడ్డం వంటి ప్రదేశాలకు చక్కని ఏర్పాటు కదూ.

**రోల్ చేయడమే...** కాళ్లు, చేతులకు కాస్త ఎక్కువ మొత్తంలోనే వ్యాక్స్ కావాలి. అలాగని పాత్రలో ఎప్పటికప్పుడు వేడిచేసుకుంటూ వాడుకోవాలంటే చిరాకే దాన్ని సులువు చేస్తుంది వ్యాక్సింగ్ రోలర్. ఇదో ఎలక్ట్రిక్ పరికరం కరెంటులో పనిచేస్తుంది. దీనిలో వ్యాక్స్‌తో నిండిన కాట్రిడ్జ్ ఉంటుంది. అవసరమైనప్పుడు బటన్ ఆన్ చేసుకుంటే వ్యాక్స్ వేడవుతుంది. దాన్ని కావాల్సిన ప్రదేశంలో రోల్ చేసుకుంటే వ్యాక్స్ పలుచని పొరలా అంటుకుంటుంది. స్ట్రిప్స్ సాయంతో అవాంఛిత రోమాలను లాగేయడమే. ఇదైతే అతిగా వేడెక్కడం, కాలుతుందేమో అన్న భయం ఉండదు. కావాల్సినప్పుడు స్విచ్ ఆన్ చేసుకుంటే సరిపోతుంది.

**నొప్పి ఉండదు...** చాలకాలం పాటు రోమాలు రావన్నది వాస్తవమే కానీ, వ్యాక్సింగ్ చేయించుకునేప్పుడు కలిగే నొప్పి, మంటలను భరించడమే కష్టం కదూ. అయితే ఈ వ్యాక్సింగ్ పౌడర్లు ప్రయత్నించేయండి. చాక్లెట్, గంధం, రోజ్, పసుపు వంటి ఫ్లేవర్లలో. సహజ పదార్థాలతో చేస్తున్నారు. వేడిచేయాల్సిన పని ఉండదు నొప్పి భయం అసలే లేదు. కావాల్సినంత పొడిని తీసుకు ని నీళ్లు లేదా పాలల్లో కలపాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్నచోట రాసి, ఆరనివ్వాలి. ఆపై తడి వస్త్రం లేదా టిష్యూతో తుడిస్తే చాలు వెంట్రుకలన్నీ ఊడొచ్చే స్తాయి. చర్మానికీ పోషణ.






# నేడు భద్రిపల్లె స్వామి తిరుణాల

**చాపాడు, జూన్ 18, ప్రభాతవార్త:**



మండలంలోని భద్రిపల్లె గ్రామం నందు నేడు అవధూత దిగంబర వీరయ్య స్వామి 47వ ఆరాధన ఉత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ పరిపాలన కొరకు ప్రతి యుగమున నేనే అవతరించుచున్నాను అను భగవత్ వ్యాఖ్యానుసారము అవతరించిన పూజ్యులు అల్లాడుపల్లె శ్రీ వీరభద్రస్వామి వరప్రసాదం చేత చాగంరెడ్డి గంగిరెడ్డి మునెమ్మలకు గర్భవాసమున జన్మించిన అవధూత శ్రీ దిగంబర వీరయ్య స్వామి తిరుణాల ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఆరాధన సంధర్భంగా స్వామి వారి దివ్యజ్ఞాన మందిరమునకు ప్రత్యేక అలంకరణ పూజలు, అర్చనలు నిర్వహిస్తారు. తిరుణాల సంధర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భజన పోటీలు ఏర్పాటుచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## వర్షం ధాటికి..అంధకారంలో ఖాజీపేట

**ఖాజీపేట, జూన్ 18, ప్రభాతవార్త:**

ఖాజీపేట మండల కేంద్రంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి అంధకారం నెలకొంది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు భారీ వర్షం కురవడంతో మండల కేంద్రంలో చాలా చోట్ల కరెంట్ సరఫరాకు అంతరాయం నెలకొంది. స్థానికంగా వర్షానికి చెట్టుకొమ్మలు విరిగిపడి మంగళవారం ఉదయం నుండి ఖాజీపేట మండల కేంద్రంలో కరెంట్ సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంగళవారం రాత్రి వరకూ కరెంట్ సరఫరా పునరుద్ధరణకు నోచుకోకపోవడంపై స్థానికులు మండిపడ్డారు.

# చిన్నారులకు పోషకాల జావ..

**పుట్టిన పాపాయికి ఆరు నెలల వరకూ తల్లిపాలే అన్నీ. ఇక ఆ తర్వాత నుంచీ వాళ్లకు పోషకాహారం ఏం ఇవ్వాలి? ఎంత ఇవ్వాలి? ఎన్నో ప్రశ్నలు.. రకరకాల రెడీమేడ్ ఉత్పత్తులూ పెట్టేస్తుంటారు కొందరు తల్లులు. కానీ అవి బుజ్జాయిల ఆరోగ్యానికి మేలు చేయవు. బదులుగా పోషకాల సమ్మేళనం..సూపర్‌ఫుడ్ అయిన రాగిజావను చంటి పిల్లలకు ఇవ్వమంటున్నారు నిపుణులు.** పురాతన కాలంలో విరివిగా వాడే ఈ జావ మళ్లీ ఇప్పుడు పిల్లలకు సూపర్‌ఫుడ్‌గా ఎందుకు మారిందో తెలుసుకుందాం పదండి.

- ✦ పసిపిల్లల్లో జీర్ణవ్యవస్థ రోజురోజుకూ వృద్ధి చెందుతుంటుంది. అందుకే తేలిగ్గా జీర్ణమయ్యే ఈ రాగిజావను పిల్లలకు తాగించడం వల్ల పొట్టకు ఏ ఇబ్బందీ కలగదు. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని పెంచి మలబద్ధకం రాకుండా నిరోధిస్తుంది. పైగా ఆకలీ పెరుగతుంది. దాంతో శరీరానికి కావాల్సిన పోషకాలు అంది ఆరోగ్యంగా ఎదుగుతారు.
- ✦ముఖ్మంగా ఎదిగే పిల్లలకు కాల్షియం అవ సరం. ఇందులో మిగతా తృణధాన్యాల కంటే 5-30రెట్లు అధికంగా కాల్షియం ఉంటుంది. కాబట్టి రాగిజావ వారికి మంచి ఎంపిక.
- ✦ ముఖ్యంగా ఎదిగే పిల్లలకు కాల్షియం అవసరం. ఇందులో మిగతా తృణధాన్యాల కంటే 5-30 రెట్లు అధికంగా కాల్షియం ఉంటుంది. కాబట్టి రాగిజావ వారికి మంచి ఎంపిక.
- ✦ కణాల అభివృద్ధికి ప్రొటీన్ చాలా అవసరం. రాగిలో అధికంగా ఉండే ప్రొటీన్ కండపుష్టిని పెంచుతుంది.పైగా మొలకెత్తించి చేసిన రాగిపిండిలో ప్రొటీన్ రెండు రెట్లు అధికంగా ఉంటుంది. ఇది పిల్లల్లో పోషకాహారలేమి రాకుండా అడ్డుకుంటుంది.
- ✦ ఇందులోని ఐరన్ రక్తహీనత రాకుండా నిరోధిస్తుంది. అందుకే రోజూ తగిన మోతాదులో పిల్లలకు దీన్ని ఇవ్వమని సూచిస్తున్నారు.
- ✦ రాగిజావలో ఉండే పోషకాలు, మంచి కొవ్వులు పిల్లలు ఆరోగ్యకరమైన బరువుతో ఎదగడానికి సహకరిస్తాయి.
- ✦ రాగుల్లోని యాంటీ ఆక్సిడెంట్ గుణాల వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీన్ని క్రమం తప్పకుండా ఇస్తే పిల్లల్లో దగ్గు, జలుబు, జ్వరం లాంటివి రాకుండా ఉంటాయి.
- ✦ రాగిలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం నరాలను ప్రభావితం చేసి, మంచినిద్రను అందిస్తుంది. కాబట్టి వాళ్లు రాత్రుళ్లు బాగా నిద్రపోతారు.

ఎప్పుడు ఇవ్వొచ్చంటే... ఆరు నుంచి ఎనిమిది నెలల మధ్యలో పిల్లలకు రాగిజావ అలవాటు చేయొచ్చంటున్నారు నిపుణులు. ఈ సమయానికల్లా పిల్లల్లో చాలావరకూ తల నిలబెట్టడం, సపోర్టుతో కూర్చోవడం లాంటి మోటార్ స్కిల్స్ డెవలప్ అయి ఉంటాయి. కాబట్టి వాళ్లు ఆ రుచినీ, టెక్స్చర్‌నీ గ్రహిస్తారు. మొదట తక్కువ పరిమాణంతో మొదలు పెట్టి, అలవాటయ్యే కొద్దీ పరిమాణం పెంచుకుంటూ వెళ్లొచ్చు. చంటిపిల్లల నుంచి ఎదిగే వయసు పిల్లలందరికీ రాగిజావను ఇవ్వొచ్చు. మొలకెత్తించి తయారుచేసిన రాగిపిండి అయితే చాల మంచిది. మొలకెత్తించడం వల్ల అందులో ఉండే ప్రొటీన్లు అమైనో ఆమ్లాల రూపంలోకి మారి తేలిగ్గా జీర్ణం అవుతుంది. మరి జావ ఎండల్లోనే కాదు, అన్ని కాలాల్లోనూ పోషకాల రారాజైన రాగిజావను పిల్లలకు అందిద్దామా!



## ముందుకు సాగిపో !

కట్టెలు కొట్టి జీవనం సాగించే నిరుపేద వ్యక్తిని చూసిన ఒక సాధువుకు సానుభూతి కలిగింది. అతని దగ్గరకు వెళ్లి ఎన్నాళ్లిలా చెట్లు నరుకుతూ ఇక్కడే ఉండి కష్టపడతావు? ముందుకు వెళ్లు అన్నాడు. సాధువు సలహా పాటించి అతడు అరణ్యంలో కొంచెం ముందుకు వెళ్లాడు. అక్కడ చందన వృక్షాల వనం కనిపించింది. ఈ గంధం చెట్లను నరికి, విక్రయించి ధనికుడయ్యాడు. సాధువు ఇక్కడ ఆగిపొమ్మనలేదు. ముందుకు వెళ్లమన్నాడు కదా! అనుకున్న శ్రామికుడు ఇంకా ముందుకు వెళ్లాడు. అకనకడ అతనికి రాగి గని కనిపించింది. ఆ లోహాన్ని తవ్వి, అమ్ముతూ మరింత ధనవంతుడయ్యాడు. అకనకడితో ఆగిపోకుండా ఇంకా ఇంకా ముందుకు వెళ్లగా..కట్టెలు కొట్టే వ్యక్తికి వెండి, ఆపైన బంగారు నగనులు తారస పడ్డాయి. చివరికి అతనికి వజ్రాల గని కనిపిం చింది. దాంతో అతడు కుబేరుడై పోయాడు. గురుదేవులు రామకృష్ణ పరమహంస- శిష్యులకు తరచూ ఈ కథ చెప్పేవారు. ఆధ్యాత్మిక ప్రయాణంలో చిన్న చినన అనుభూతులు, దర్శనాలతో సంతృప్తి చెందకూడదు. సాధనల విషయంలో ఇంకా, ఇంకా ముందుకు వెళ్లాలి. పారమార్థిక చైతన్యానికి ముగింపు అంటూ ఏమీ లేదు. సాధన తీవ్రత పెరుగుతుననన కొద్దీ ఆధ్యాత్మిక అనుభూతి సాంద్రత మరింత పెరుగుతుంది అంటూ హితవు పలికేవారు.


## పాస్‌పోర్ట్ పోయినది

మీసాల.వెంకటేష్. తండ్రి చలపతి.అడ్రస్ ఈడిగపల్లె(విలేజ్)చిట్వేలి (మండలం) అన్నమయ్య (జిల్లా) ఏ.పీ.,ఇంటి నుండి జిరాక్స్ కొరకు చిట్వేలి కి ప్రయాణిస్తుండగా నా కవరు అందులోని పాస్పోర్ట్ పోయినది. No: K 9169651 దొరికిన వారు 9652118908 కు తెలుపగలరు.

## 20న ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

- ప్రముఖ ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డా.ప్రమోద

**కడప వైద్యవిభాగం, జూన్ 18, ప్రభాతవార్త:**



కడపలోని మాతృశ్రీ ఐవీఎఫ్ క్లినిక్ ఆధ్వర్యంలో రాజంపేట రైల్వేస్టేషన్ రోడ్డు నందు ఉన్న రామచంద్ర హాస్పిటల్‌లో ఈనెల 20వ తేదీన ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సంతాన సాఫల్య వైద్య నిపుణురాలు, లాపరోస్కోపి సర్జన్ డా.వై.ప్రమోద తెలిపారు. మంగళవారం నగరంలోని సురక్ష సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాతృశ్రీ ఐవీఎఫ్ క్లినిక్ ఆధ్వర్యంలో సామాజిక సేవా దృక్పథంతో వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాలో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. అనతి కాలంలోనే ఎందరికో సంతాన ప్రాప్తిని కల్పించామని తెలిపారు. ఈ శిబిరంలో డా.కన్సల్టేషన్ ఉచితమని, దంపతులకు కౌన్సెలింగ్ కూడా ఇస్తామన్నారు. అలాగే శిబిరానికి వచ్చిన వారికి తమ ఆసుపత్రిలో నెల రోజుల పాటు ఉచిత ఓపీ సౌకర్యం ఉంటుందన్నారు. రాజంపేట పరిసర ప్రాంత ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేర్లు నమోదు కోసం 9866862008, 7995629110 నంబర్లను సంప్రదించాలని డాక్టర్ తెలిపారు.

# రాష్ట్రంలో బిజెపికి గణనీయంగా ఓటుబ్యాంకు

**మదనపల్లె, జూన్ 18 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి ఓటుబ్యాంకు గణనీయంగా పెరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ ఇన్‌చార్జ్ బి.శివనారాయణ తెలిపారు. ఎన్నికల తరువాత సమీక్షలో భాగంగా మదనపల్లె పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ఎన్‌డిఏ కూటమిగా పోటీ చేయడం వల్ల ఓటుబ్యాంకు పెరిగిందన్నారు. రాజంపేట పార్లమెంటు పరిధిలో కూడా గతం కంటే లక్షా నలభైవేల ఓట్లు అదనంగా పెరగడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ పరిపాలన విధానం నచ్చి, చంద్రబాబునాయుడు పరిపాలన అనుభవం, పవన్‌కళ్యాణ్ నిజాయితీని స్వాగతిస్తూ ఓటు వేసినటువంటివారికి అభినందనలు తెలిపారు. అదే విధంగా బిజెపి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. తక్కువ ఓట్లతో రాజంపేట పార్లమెంటు సీటు కోల్పోవడం దురదృష్టకరమన్నారు. బిజెపి, టిడిపి, జనసేన పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటామన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అన్నీ నెరవేర్చడం జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ మాట్లాడుతూ ఐదేళ్లలో ప్రజలకు ప్రజా సంక్షేమ పాలన అందించడం జరుగుతుందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందతన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ ఇన్‌చార్జ్‌లు చంద్రమౌళి, రమేష్ నాయుడు, కోఆపరేటీవ్ సెల్ కన్వీనర్ గోపాల్‌రెడ్డి,నాయకులు బర్నేపల్లి రవికుమార్, పూలనాగరాజు, ఆకుల క్రిష్ణమూర్తి, గజపతియాదవ్, వసంతకుమార్, ఆనంద్, జర్మనీరాజు తదితరులు పాల్గొన్నారు.




## మర్యాదపూర్వక కలయిక



**కడప వైద్యవిభాగం, జూన్ 18, ప్రభాతవార్త:**

కడప నగరంలోని ద్వారకా నగర్‌లో తెదేపా జిల్లా అధ్యక్షులు మరియు పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు), కడప ఎమ్మెల్యే శ్రీమతి ఆర్.మాధవిరెడ్డిను తెదేపా నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్ వారి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చం ఇచ్చి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## కరీముల్లాకు సత్కారం

**కడప వైద్యవిభాగం, జూన్ 18, ప్రభాతవార్త:**



కడప నగరంలో దాదాపు 3సంవత్సరాల నుంచి రక్తదాన కరపత్రాలను పంచుతూ రక్తదానంపై ప్రచారం చేస్తున్నందుకు అబ్దుల్ షేక్ రాయల్ కరీముల్లా ప్రముఖ కంటి వైద్యులు డా.ఆసీఫ్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాస్ సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కూడా కరీముల్లా రక్తదానంపై ప్రచారం చేయాలని వారు కోరారు. టీడీపీ నాయకులు ఇమ్రాన్, వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముద్దాయికి రిమాండ్

- బంగారు స్వాధీనం

**రాయచోటి, జూన్ 18, ప్రభాతవార్త:**



రాయచోటి పట్టణంలో ఈనెల 9, 10 తేదీల్లో ఒంటరిగా రోడ్డుపై వెళ్తున్న మహిళల మెడలో నగలు దొంగతనం చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ విషయమై సీఐ సుధాకర్‌రెడ్డి ఆదేశాలతో ఎస్సై భక్తవత్సలం మరియు సిబ్బంది కొత్తపల్లి ఏరియాలో నివాసం ఉండే కరీం సాబ్ కుమారుడు షేక్ మహ్మద్ మోసిన్(25)ను అరెస్టు చేసి రాయచోటి కోర్టులో హాజరు పరచగా కోర్టు ముద్దాయికి 14 రోజులు రిమాండ్‌ను విధించడం జరిగిందని తెలిపారు. అలాగే ముద్దాయి వద్ద 26 గ్రాములు గొలుసు, 40 గ్రాములు 2 గొలుసులను స్వాధీనం చేసుకున్నామని వీటి విలువ సుమారు రూ.4లక్షలు ఉంటుందని అలాగే దొంగతానికి ఉపయోగించిన సుజుకి ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు జిల్లా సాధన సమితిచే ఘనంగా సత్కారం

**మదనపల్లె, జూన్ 18 ప్రభాతవార్త :**



పట్టణంలోని బర్మావీధిలోని ఓ ప్రైవేటు పంక్షన్‌హాలులో మదనపల్లె జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు ఘనంగా సత్కారం జరిగింది. మంగళవారం జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యేను సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడతూ మదనపల్లె జిల్లా ఆవిర్భావం త్వరలోనే జరుగుతుందన్నారు. ఉద్యమ కారులుపై పెట్టిన కేసులన్నీ ఎత్తివేసేందుకు చర్యలు తీసుకొంటామన్నారు. జిల్లాకు ఉండాల్సిన అన్ని అర్హతలు మదనపల్లెకు ఉన్నాయని వెంటనే జిల్లాగా అప్‌గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభా అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్, మాజీ కరస్పాండెంట్ వైఎస్.మునిరత్నం, నాదేళ్ళ విద్యాసాగర్, పోతబోలు రెడ్డప్ప, సిపిఐ క్రిష్ణప్ప, పోర్డు లలితమ్మ, గ్రామజ్యోతి సుబద్ర, ముత్తరాశి హరిక్రిష్ణ, రాటకొండ మధుబాబు, గుండాల రామచంద్రా, కోనేటి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై జిప్సం అందజేయాలి

వ్యవసాయ నిపుణులు బోదిషావలి

**పీలేరు, జూన్ 18 ప్రభాతవార్త :**



ఏపిలో వేరుశెనగ కాయలతో పాటు ప్రతి రైతులు జిప్సంను సబ్సిడీపై అందచేయాలని పీలేరుకు చెందిన వ్యవసాయ నిపుణులు బోదిషావల్లి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ఖరీఫ్‌లో సుమారు 46లక్షల హెక్టార్లలో వేరుశెనగ సాగు అవుతోందని జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో సాగుఅవుతోందన్నారు. వాతావారణ మార్పుల వల్ల దిగుబడి రాకపోవడమే కాకుండా నాణ్యమైన పంట రైతులకు అందడం లేదన్నారు. ప్రతి రైతుకు సబ్సిడీపై జిప్సం అందించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడును కోరారు.


## పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు



**మదనపల్లె, జూన్ 18 ప్రభాతవార్త :**

పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే పిఅండ్‌టికాలనీ, కురవంక, శ్రీక్రిష్ణ కళ్యాణ మండపం సమీపంలో పేరుకుపోయిన పారిశుద్ధ్యంను పరిశీలించారు. కొద్దిపాటి వర్షానికే వర్షపు నీటితో పాటు మురుగునీరంతా రోడ్లుపై ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన ఆ ప్రాంతాల్లో పర్యటించి వెంటనే మురుగునీటి కాలువల మరమ్మత్తులకు మున్సిపల్ అధికారులు పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కమీషనర్ ప్రమీళను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా మున్సిపల్ అధికారులు పనుల పట్ల ప్రత్యేక చొరవ చూపాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు రోజూ ఫాగింగ్ చేయాలన్నారు. సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతాలన్నీ పరిశీలించి వెంటనే పనులు చేపట్టాలన్నారు. ప్రజల సౌకర్యార్థంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు రంగస్వామినాయుడు, వరుణ్, మాజీ కౌన్సిలర్లు రాధ, పులి మహాలక్ష్మి, రెడ్డమ్మలతో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణ చేయాలి



**మదనపల్లె, జూన్ 18 ప్రభాతవార్త :**

పట్టణంలోని ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజులను నియంత్రించాలని బహుజన యువసేన అధ్యక్షులు పునిత్ తెలిపారు. మంగళవారం ఆయన తన అనుచరులతో కలసి మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌కేజి నుంచి పిల్లల వద్ద ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు అధిక మోతాదులో ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. వేలాది రుపాయలు దోపిడి చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. క్యాలిఫైడ్ లేని ఉపాధ్యాయులచే బోధన చేస్తున్నారని విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలలను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే ప్రైవేటు స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషనరీ కొనుగోళ్ళుపై కూడా దోపిడి చేస్తున్నారన్నారు. సౌకార్యలు లేకున్నా, ప్రభుత్వ అనుమతులు లేకున్నా పలుస్కూల్స్ నడుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు హరీష్, శశికుమార్, పూర్ణ, జగదీష్, వినయ్, సందీప్, సాయి, కిశోర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటికేసులో నిందితులను అరెస్టు చేయాలి



**పీలేరు, జూన్ 18 ప్రభాతవార్త :**

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసులో నిందితులైన భార్గవి, జనార్ధన్‌లను అరెస్టు చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల దరణికుమార్, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం వీరు స్థానిక బాస్ కార్యాలయంలో స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కలికిరి మండలం మేడికుర్తి వాసులు బంగి ఈశ్వరయ్య భూమిలోకి పోనివ్వకుండా అడ్డుకోవడమే కాకుండా భూమిని మాకే అమ్మాలని లేకుంటే వ్యవసాయ చేయినవ్వమని దౌర్జన్యం చేస్తున్నట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన పడమర కురవపల్లెకు చెందిన బార్గవి, జనార్ధన్‌గౌడ్‌లను వెంటనే అరెస్టు చేయాలని సంబంధిత రైతు బంగి ఈశ్వరయ్యకు వారి కుటుంబసభ్యులకు రక్షణ కల్పించాలని తెలిపారు. వారిని అరెస్టు చేయకపోయినా, వారికి రక్షణ కల్పించపోయినా ప్రజాసంఘాలతో కలిసి ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగి ఈశ్వరయ్య, బాస్ నాయకులు ముల్లంగి క్రిష్ణయ్య, వంగిమల్ల గురునాథ, పల్లెపోగు హరినాథ, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లె మండలంలో 6042మంది రైతులకు
## రూ.1.20కోట్లు విడుదల

**నిమ్మనపల్లె, జూన్ 18 ప్రభాతవార్త :**



పిఎం కిసాన్ పథకం కింద నిమ్మనపల్లె మండలంలోని పది గ్రామ పంచాయితీలకు గానూ 6042మంది రైతులకు వారి ఖాతాల్లో రూ.1.20కోట్లు విడుదల చేసినట్లు ఏఓ మురళీమోహన్ మంగళవారం తెలిపారు. ప్రధానమంత్రి 17వ విడత కార్యక్రమాన్ని మండలంలోని రైతు బరోసా కేంద్రంలో ప్రత్యేకంగా రైతులు తిలకించారు.

## మంత్రి సత్యకుమార్‌కు ఫోటో బహుకరణ

**మదనపల్లె, జూన్ 18 ప్రభాతవార్త :**



రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్‌కు మదనపల్లె జిఎంఆర్ పాల్‌టెక్నికల్ కళాశాల పూర్వ విద్యార్థులు ఫోటోను బహుకరించారు. మంత్రి తిరుపతికి విచ్చేసిన సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆయనను కలసి శాలువతో సన్మానించి ప్రత్యేకంగా ఫోటోను బహుకరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు జి.రవికుమార్, అమల్‌కుమార్, శివలు మాట్లాడతూ పాల్‌టెక్నికల్ పూర్వ విద్యార్థి రాష్ట్ర రాజకీయాల్లో రాణించి మంత్రి పదవి చేపట్టడం అభినందనీయమన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఆయన ఎంతో కృషిచేస్తారన్నారు. అంతేకాకుండా ఆరోగ్యశాఖకు సంబంధించి నిరుపేదలకు ప్రభుత్వ ఆసపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు మంత్రి కృషి చేస్తారన్నారు. త్వరలోనే మంత్రి మదనపల్లెకు విచ్చేయనున్నట్లు తెలిపారు.

## తలపులలో మలేరియాపై అవగాహన ర్యాలీ




**పీలేరు, జూన్ 18 ప్రభాతవార్త :**

తలపులలో మలేరియా మాసోత్సవాలు డాక్టర్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ దోమకాటు ప్రాణాంతకమని విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీజనబుల్ వ్యాధుల్లో భాగనంగా జూన్, అక్టోబర్ నెలల మద్యకాలంలో దోమకాటు వల్ల మలేరియా దోమవల్ల వ్యాపిస్తుందని తెలిపారు. మలేరియా లక్షణాలు రోజు మార్చి రోజు జ్వరం రావడం, తల, ఒళ్ళు నొప్పులు, వణుకుతో కూడిన చలిజ్వరం, చెమటలుపట్టుట వంటి లక్షణాలు కలిగిన ఉంటారని ఇలాంటి లక్షణాలు కలిగిన వారు వెంటనే డాక్టర్లును సంప్రదించాలని తెలిపారు. వాటి నివారణకు దోమతెరలు, కిటికీలకు మెస్సులు అమర్చుట, ఇంటా బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తగా చూసుకోవడం చేయాలన్నారు. ఇలా పలు జాగ్రత్తలు తీసుకోవడంతో మలేరియా వ్యాధిని అరికట్టవచ్చునని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య పర్యవేక్షకులు శ్రీనివాసులు, క్రిష్ణయ్య, టీచర్స్, ఏఎన్ఎం నాగవేణి, ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## బడిలో వేసే అడుగు.. భవితకు వెలుగు

- నేను బడికి పోతా విద్యా సదస్సులో ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి



**సంబేపల్లె, జూన్ 18, ప్రభాతవార్త:**

బడిలో వేసే అడుగుఏ విద్యార్థుల భవితకు వెలుగు అని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. సంబేపల్లె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం నేను బడికి పోతా విద్యా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు జూన్ 13 నుంచి జులై 12 వరకు ప్రభుత్వం నేను బడికి పోతా అనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలందరూ బడిలోనే ఉండాలన్నారు. చదువు విద్యార్తుల బంగారు భవిష్యత్తుకు పునాది అని చదువు ఉపయోగాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నేడు నాణ్యమైన విద్య, మరుగుదొడ్లు, ఆధునిక భవనాలు, విశాలమైన మైదానంతో పాటు విద్యార్థులు బాగా చదువుకునేందుకు వీలుగా ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొని ఉందన్నారు. విద్యార్థులకు పుస్తకాల, స్కూలు యూనిఫాం, గోరుముద్ద ద్వారా గుడ్డు, చిక్కీలతో పాటు రుచికరమైన భోజనాన్ని, రాగి జావను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాభివృద్ధి కార్యక్రమాల గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించి వంద శాతం పిల్లలు పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రెడ్డయ్యరెడ్డి, విజయ భాస్కర్, రవిశంకర్, విజయ సారధిరెడ్డి, రెడ్డయ్య రాజు, నాగేశ్వర నాయక్, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపుపై వికలాంగుల హర్షం



**కలికిరి, జూన్ 18, ప్రభాతవార్త:**

వికలాంగుల పెన్షన్ల పెంపుపై వికలాంగుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం చెవిటి, మూగ వికలాంగుల సంఘం నాయకులు జయచంద్ర ఆధ్వర్యంలో కలికిరి క్రాస్ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద సీఎం, ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఫొటోలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ రూ.6వేలు చేయడం చంద్రబాబు నిబద్ధతకు రాజకీయ దక్షతకు నిదర్శనమన్నారు. అలాగే ప్రజా నాయకుడు, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అఖండ మెజార్టీతో గెలిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వైభవంగా ముగిసిన గాలివీటమ్మ జాతర

గాలివీడు, జూన్ 18(ప్రభాతవార్త):



భక్తుల కొంగుబంగారంగా కోరిన కోర్కెలు తీర్చే గాలివీటమ్మ జాతర మంగళవారం వైభవంగా ముగిసింది. మండల కేంద్రంలోని కుషావతీనదీ తీరాన వెలసిన శ్రీ గలాఇవీటి గంగమ్మ జాతర అత్యంత వైభవోపేతంగా జరిగింది. సోమవారం సద్దల కూడు నైవేద్యంతో ప్రారంభమైన జాతర విశేష పూజలతో ప్రత్యేక అలంకరణ నడుమ నిండు తిరుణాలగా మారింది. మంగళవారం ఉదయం మహిళలు పెద్ద ఎత్తున బోనాల రూపంలో మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దగొడుగుస్వామి తిరుణాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# కడపను క్లీన్ అండ్ గ్రీన్ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

కడప కార్పొరేషన్, జూన్ 18, ప్రభాతవార్త:

రోజుకు మూడు సార్లు చొప్పున కడప నగరాన్ని శుభ్రం చేస్తున్నట్లు కడప నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డా.ఎం.చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం 5.30 నుంచి 10.30 వరకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు శానిటరీ వర్కర్లు కడప నగరాన్ని పరిశుభ్రం చేస్తారని చెప్పారు. తిరిగి రాత్రి వేళల్లో ప్రధాన రోడ్లన్నీ శుభ్రం చేస్తారని తెలిపారు. కడపను పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిరంతరం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం కడప నగరపాలక సంస్థలో తన ఛాంబరులో డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ కడపను 4 జోన్లు వవారీగా విభజించినట్లు చెప్పారు. నగరాన్ని అర్బన్ సెమీ అర్బన్‌గా విభజించడం జరిగింది. మురికి కాల్వలలో పూడికలను తొలగించి పిచ్చి మొక్కలు, గుర్రపుడెక్కలు, పొదలు తొలగిస్తున్నట్లు చెప్పారు. మలేరియా వంటి విష జ్వరాలు రాకుండా దోమల నివారణ కోసం కడప నగరం మొత్తం ఫాగింగ్ చేస్తున్నట్లు చెప్పారు. హాస్పిటల్స్, హాస్టల్స్, మెడికల్ కాలేజీ వంటి ప్రదేశాలలో శుభ్రం చేస్తున్నట్లు చెప్పారు. 1244 మంది వర్కర్లు పని చేస్తున్నారని, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సెక్రటరీలు, మేస్త్రీలు నిరంతరం వర్కర్లను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. కడప క్లీన్ అండ్ గ్రీన్ నగరంగా తీర్చిదిద్దడానికి తగ్గట్లు పని చేస్తున్నట్లు తెలిపారు.



# కోయిల తియ్యటి రాగాలు తెచ్చింది..

మదనపల్లె, జూన్ 18 ప్రభాతవార్త :



వేకువజామునే కోయిల స్వరాలతో కాలనీ వాసులను నిద్రలేపుతున్నాయి. ఈ కోయిల కాలనీల్లోపదినిమిషాల పాటు తియ్యటి స్వరాలతో అరుస్తుండడంతో వాటి స్వరాలు విని ప్రజలు తెల్లవారుజాము అయ్యిందని నిద్రలేస్తున్నారు. ప్రతిరోజూ ఇదే సమయానికి వాటి రాగాలతో నిద్రలేపడం జరుగుతోంది. సరిగ్గా వేకువజాముతో మొదలై విడతలు విడతలుగా తన తియ్యటి రాగాలను కాలనీ వాసులతో పాలుపంచుకొంటున్నాయి. ఈ రాగాలు వినే వాకింగ్ చేసేవారు నిద్రలేవడం, గృహిణిలు వంటను మొదలుపెట్టడం, విద్యార్థులు చదువుకోవడం జరుగుతుంది. ఇది పట్టణంలోని సొసైటి కాలనీ, పిఅండ్‌టి కాలనీ, కురవంక, గాంధీపురం, విజయపురం, విజయనగరం కాలనీ వాసులు ప్రతిరోజూ కోయిల కూసే మధురమైన స్వరాలతో ముచ్చటపడుతున్నారు. ఎక్కడి నుంచి వచ్చాయో కాని ఈ కాలనీలోని చెట్లపై గత నాలుగు నెలలుగా వాలుతున్నాయి. వర్షం పడేటప్పుడు ముఖ్యంగా ఇవి ఇంపైన రాగాలతో సంతోషపరుస్తున్నాయి. మొత్తం నాలుగు కోయిల పక్షులు కాలనీ వాసులను ఆనందపరచడంలో మునిగితేల్చేలా కూస్తున్నాయి. ఇవి ఎన్ని రోజులు ఉంటాయో తెలియదుకాని వీటి రాగాలు మాత్రం మరిచిపోకుండా వింటున్నారు. చిన్న పిల్లలు అయితే బాగా సంతోషం చెందుతున్నారు. ఇవి పగటి వేలల్లో కూస్తే వాటితో సమానంగా పిల్లలు కూడా నోటితో అరవడం జరుగుతోంది. పిల్లలు ఆపేంతసేపు ఆ పక్షులు కూడా రాగాలను తీస్తూనే ఉంటాయి. ఇవి రాకముందు కాకులు నిద్రలేపేవి. అయితే వీటి అరుపులు విని జనం విసుగుచెందేవారు. ప్రస్తుతం తియ్యటి రాగాలు ఇస్తున్న కోయిల స్వరాలకు ముగ్ధులవుతున్నారు. ఏది ఏమైనా అలారంతో పని లేకుండా రోజూ అనుకొన్న సమయానికే కూయడం, వర్షం పడేముందు ఒక రకంలా, వర్షం పడకముందు మరో రకంలా తన నోటినుంచి వచ్చే స్వరాలను కాలనీ వాసులు పంచుకోవడం జరుగుతోంది.

# నాగభూషణం కళాశాలను సందర్శించిన న్యాక్ కమిటి

బద్వేలు అర్బన్, జూన్ 18 ప్రభాతవార్త :

పట్టణంలోని నాగభూషణం కళాశాలను మంగళవారం న్యాక్ కమిటి బృందం పర్యవేక్షించింది. అనంతరం నిర్వహించిన సమావేశంలో కమిటి అధ్యక్షులు సంజీవ్ భనావత్ మాట్లాడుతూ బద్వేలు లాంటి వెనుకబడిన ప్రాంతంలో కళాశాల చైర్మన్ సాయిక్రిష్ణ లాంటి వారు విద్యార్థులకు ఉన్నత విద్య, మరియు టెక్నికల్ విద్య నందించండంలో సఫలీకృతులయ్యారని, ఈ కళాశాలలో విద్యనభ్యసించిన వారికి మంచి భవిష్యత్తు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులు సైతం కళాశాల లోని సౌకర్యాలను వినియోగించుకుని అబివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ రెండు రోజుల న్యాక్ పర్యవేక్షణలో కమిటి సభ్యులు గిరిష్‌కుమార్, రామపల్లబ్ రాయ్, న్యాక్ కో ఆర్డినేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీవోలకు గుండె జబ్బులపై అవగాహణ సదస్సు

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 18, ప్రభాతవార్త:

స్థానిక ఎన్జీవో హోమ్ నందు ఎన్జీవో అధ్యక్షుడు రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గుండె జబ్బుల అవగాహణ సదస్సు నిర్వహించారు. ధ్రితి హాస్పిటల్ గుండె వైద్యుడు వెంకట చెంచయ్య ఎన్జీవో ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ గుండె జబ్బులు రాకుండా ఏ విధంగా మజ జీవనశైలి ఉండాలి, ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అనే వాటి మీద సమగ్ర అవగాహణ కల్పించారు. ఉద్యోగులు మరియు పెన్షనర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సందేహాలు అడిగి సమాధానాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేజే రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఎన్జీవో ఉద్యోగులందరికి ఫ్రీ మెడికల్ క్యాంప్ త్వరలో ఏర్పాటు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రామసుబ్బయ్య, తాలూకా యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలను విజయవంతం చేయాలి

కమలాపురం, జూన్ 18, ప్రభాతవార్త:



కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం కమలాపురం తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో ఈ జన్మదిన వేడుకలను నియోజకవర్గ నలుమూలల నుంచి ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు ఉదయం 8 గంటలకు కమలాపురం తెదేపా కార్యాలయానికి చేరుకొని విజయవంతం చేరకొని విజయవంతం చేయాలని ముస్లిం మైనార్టీ జిల్లా టీడీపీ అధ్యక్షులు ఖాదర్ బాషా పిలుపునిచ్చారు.

# ఈనెల 25న కొటాలలో శ్రీసల్లాపురమ్మ అమ్మవారి జాతర

కలికిరి, జూన్ 18, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పత్తేగడ పంచాయతీ కొట్టాల గ్రామంలో గ్రామ దేవతగా వెలసిన శ్రీ సల్లాపురమ్మ అమ్మవారి జాతర జరుగుతుందని రాజంపేట పార్లమెంట్ టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వాసనూచి చంద్రశేఖర్, గ్రామ పెద్ద చల్లయ్యలు తెలిపారు. 25న బుధవారం రాత్రి అమ్మవారికి సిల్లు బోనాలు, చాందినీ బండ్లు, 26న అమ్మవారిని గ్రామంలోని పురవీధుల్లో పుష్పపల్లకిలో ఊరేగించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలమై హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఉద్యోగాలిచ్చి విధుల్లో చేర్చుకోవాలి



కడప వైద్యవిభాగం, జూన్ 18, ప్రభాతవార్త:

కడప, పులివెందుల, క్యాన్సర్, మెడికల్ తదితర ఆసుపత్రిలో కంబైన్డ్ నోటిఫికేషన్ ఇచ్చి సర్టిఫికెట్లు పరిశీలన పూర్తి చేయడం, ఎంపిక జాబితా కూడా మార్చి 5న ఇచ్చారు. తమకు వెంటనే నియామకం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కంబైన్డ్ నోటిఫికేషన్స్ దరఖాస్తుదారులు కార్తీక్, జ్యోతి కుమార్, నాగరాజు రాజశేఖర్, అశోక్ తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కడప రిమ్స్ మెడికల్ కాలేజీ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల పట్ల ఎవరికీ చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. తమకు ఉద్యోగాలు వచ్చినట్లు ధీమాతో ఉన్నామని వేరే ఉద్యోగ అవకాశాలు వచ్చినా వెళ్లకుండా, తమకు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ కూడా పూర్తి చేసుకున్నామని వెంటనే అపాయింట్‌మెంట్ వస్తుందని ధీమాతో ఉన్నామన్నారు. అనంతరం రిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ మాట్లాడుతూ మీరు ఏమి బయపడాల్సిన అవసరం లేదని మీ ఫైల్స్ అన్నీ సిద్ధంగా ఉన్నాయని ప్రభుత్వం మారటం వలన మాకు హెడ్ ఆఫీస్ నుంచి ఆర్డర్ వచ్చేంత వరకు వేచి ఉన్నామని వెంటనే ఆర్డర్ వస్తుందని మీకందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కంబైన్డ్ నోటిఫికేషన్ వారు పాల్గొన్నారు.

## మెడికల్ ఒప్పంద ఉద్యోగ కార్మికుల

# వేతనాలు విడుదల చేయాలి

రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు డిమాండ్



ప్రొద్దుటూరు, జూన్ 18, ప్రభాతవార్త:

మెడికల్ ఒప్పంద ఉద్యోగ కార్మికుల పెండింగ్ వేతనాలను సత్వరమే విడుదల చేయాలని రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ యూనియన్ నాయకులు రాజన్న, చందన ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సుబ్బరాయుడు మాట్లాడుతూ పొరుగు సేవలో పనిచేస్తున్న ఎఫ్ఎన్‌ఓలు, ఎమ్ఎన్‌వోలు, శానిటరీ సిబ్బందికి 4నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని పర్యవసానంగా వీరి కుటుంబాలు జీవనం కష్టతరమైందన్నారు. కాంట్రాక్టర్ బాల నాగిరెడ్డి వీరికి వేతనాలు చెల్లించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని అతనిపై కాంట్రాక్ట్ చట్ట ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. శానిటేషన్ సిబ్బందికి సంబంధించిన పీఎఫ్ సొమ్మును అజల్ కంపెనీ మరియు చైతన్య జ్యోత కంపెనీలు సరిగా చెల్లించలేదని, చెల్లించిన కొద్దిగా మొత్తం కూడ సూపర్‌వైజర్ల పేరుతో దోపిడి చేశారని కార్మికులు వాపోయారు. కనీసం క్యాజువల్ లీవ్స్ కూడ ఈ సూపర్‌వైజర్స్ అమలు చేయకుండా కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. 350 పడకల జిల్లా ఆసుపత్రి నందు 35 బెడ్లకు సంబంధించి ఒక ఫార్మసిస్ట్ ఉండాలనే నిబంధన ప్రకారం 13మంది ఫార్మసిస్టులు కావలసి ఉండగా గత వైసిపి ప్రభుత్వం ఉన్న సిబ్బందనంతా ఇతర ప్రాంతాలకు తరలించి కేవలం ముగ్గురిని మాత్రమే పెట్టి వీరికి విపరీతమైన పనిభారం మోపారన్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాలకు సిద్ధమౌతామని వారు తెలిపారు. ఈ సమావేశంలో మెడికల్ యూనియన్ ఉద్యోగ కార్మికులు లతా, రాజమ్మ, ప్రమీళ తదితరులు పాల్గొన్నారు.

# నడింపల్లె గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం



కలికిరి, జూన్ 18, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ నడింపల్లె గ్రామంలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి గాయత్రిలు మంచినీటి సమస్య పరిష్కరించారు. గ్రామంలోని రక్షిత మంచినీటి బోరుకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురి కావడంతో ఆ సమస్యను ట్రాన్స్‌కో ఏఈ ముజీబర్ రెహమాన్ దృష్టికి తీసుకెళ్లి కొత్త ట్రాన్స్‌పార్మర్ నిర్మించి మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ మాట్లాడుతూ పంచాయతీలలోని అన్ని గ్రామాల్లో పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సహకారంతో పంచాయతీని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మర్రికుంటపల్లె ఎంపీటీసీ చిరంజీవమ్మ, ఉససర్పంచ్ నాగమునెమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు వాసనూరి చిన్నరెడ్డయ్య, సచివాలయ లైన్‌మెన్ నరసింహులు, కలికిరి మండలం తెలుగు యువత అధ్యక్షులు శ్రీనివాసులు, టీడీపీ యువ నాయకులు మహేష్, చెన్నబసవయ్య, రెడ్డయ్య, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

# 17వ విడత పిఎం కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

ముద్దనూరు, జూన్ 18, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలో 6216మంది రైతులకు గాను 1.24కోట్ల రూపాయలను రైతులు లబ్ది పొందుతారని మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి మంగళవారం నాడు తెలిపారు. ముద్దనూరు మండలంలోని 23 రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్న రైతులకు 17వ విడత పిఎం కిసాన్ పథకానికి సంబంధించి ఒక్కొక్క రైతుకు 2000చొప్పున మండలం మొత్తం 6216 మంది అర్హులైన రైతులకు 1.24కోట్ల రూపాయల డబ్బులు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి మంగళవారం రోజు సాయంత్రం 5గంటలకు ఉత్తరప్రదేష్ రాష్ట్రంలోని వారణాసిలో 17వ విడత పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంనకు సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాల్లో(డిబిటి) డైరెక్ట్ బెన్ఫిట్ ట్రాన్స్‌ఫర్ పద్ధతి ద్వారా జమ చేస్తారని తెలిపారు. అలాగే సాయంత్రం 5గంటలకి వారణాసిలో జరిగే పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకమునకు సంబంధించి జరిగే ప్రత్యక్షప్రసారాన్ని మరియు ప్రధానమంత్రి ప్రసంగాన్ని వీక్షించేందుకు కడప నందు రాయచోటి రోడ్డులో ఉన్న వ్యవసాయ పరిశోధనా స్థానంలో లబ్దిదారులైన రైతు సోదరులు, అలాగే వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

# విశ్వకర్మ యోజనతో మంచి ప్రయోజనం

పోరుమామిళ్ల, జూన్ 18 ప్రభాతవార్త :



పేదవాడి జీవితాన్ని మార్చి బంగారు భవిష్యత్తు అందించేది ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకమని భారతీయ స్టేట్ బ్యాంక్ రాజంపేట రీజనల్ మేనేజర్ మురళి నాయక్ పేర్కొన్నారు. మంగళవారం పోరుమామిళ్లలోని రంగసముద్రం స్టేట్ బ్యాంక్ ఎదురుగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం రుణం కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు మరియు ఖాతాదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పేదవాడి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు ప్రధాని నరేంద్రమోడీ ఈ పథకాన్ని తీసుకువచ్చారని బ్యాంక్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి లోన్లు మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఈ లోన్లు సకాలంలో చెల్లించిన వారికి బ్యాంకు మరిన్ని లోన్లు ఇచ్చేందుకు ముందుకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట స్టేట్‌బ్యాంక్ చీఫ్ మేనేజర్ జాఫర్ మోహిద్దీన్, రంగసముద్రం బ్యాంక్ మేనేజర్ నరేంద్ర, ఫీల్డ్ ఆఫీసర్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షం ధాటికి జలమయమైన రహదారి

ఖాజీపేట, జూన్ 18, ప్రభాతవార్త:

మంగళవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ నీటిమయం అయ్యాయి. ఖాజీపేట నుండి కమళాపురం వెళ్ళే రహదారి వర్షం ధాటికి నీళ్లతో నిండిపోయింది. ద్విచక్ర వాహణాలు అను నిత్యం తిరుగుతుంటాయి. దగ్గరలోనే సుంకేసుల సబ్ స్టేషన్ కూడ ఉంది. సబ్‌స్టేషన్‌కు వెల్లే వారికి కూడ ఇబ్బంది పాలౌతున్నారు. రోడ్డుకు ఇరువైపుల మట్టి పేరుకుపోవడం వలన ఈ పరిస్థితి ఏర్పడింది. నీళ్లు ఉండటం వలన గుంతలు కనబడక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, సంబంధిత అధికారులు చొరవ చూపి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

ముద్దనూరు, జూన్ 18, ప్రభాతవార్త:



బొందలకుంట సచివాలయం పరిది లోని దీనే పల్లి గ్రామంలో పర్యటించిన వైద్య బృందం. దీనేపల్లి గ్రామంలో మంగళవారం నాడు పరిసరాల పారిశుధ్యం, నిల్వ ఉన్న నీటి గుంటలు, రోళ్లు, వాటర్ ట్యాంకులు, పారవేసిన సైకిల్ టైర్స్‌ను పరిశీలించి ఆరోగ్య విద్య ద్వారా ప్రజలను చైత్య వంతులను చేయడం జరిగింది. పందిళ్లపల్లి నారాయణ రెడ్డికి జ్వరం అసలు రాలేదని కిడ్నీ సమస్యతో బాధపడు తూ ప్రొద్దుటూరు జనరల్ ఆసుపత్రికి 20రోజుల ముందే వెళ్లాడని గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో ఫీవర్ సర్వే చేయించగా ఎలాంటి జ్వర కేసులు నమోదు కాలేదని ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివా సరెడ్డి తెలిపారు. గ్రామంలో వాటర్ ట్యాంక్ క్లోరినేషన్ చేయించాలని గ్రామ స్థులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకొనిపోతామని మలేరియా సబ్ యూనిట్ అదికారి తెలిపారు.

# రాజుపాళెంలో సందర్శించిన నేషనల్ క్వాలిటీ అసెస్‌మెంటు టీం

బద్వేలు, జూన్ 18 ప్రభాతవార్త :

బద్వేలు మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని రాజుపాళెం విలేజ్ హెల్త్ క్లినిక్‌ను మంగళవారం అసెస్‌మెంటు టీం డాక్టర్ ప్రేమాన్షు పాండ్య, డాక్టర్ సిద్ధార్థ్ శుక్లలు పర్యవేక్షించారు. ఇందులో భాగంగా వారు క్లినిక్‌ను సందర్శించడంతోపాటు పరిసరాల పరిశుభ్రత, మాతా శిశు సంరక్షణ, వ్యాధినిరోధక టీకాలపై విలేజ్ హెల్త్ క్లినిక్‌లో మందులు తదితర అంశాలను పర్యవేక్షించడంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్‌కుమార్, క్వాలిటీ కంట్రోల్ సభ్యులు సరళా దేవి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, సూపర్ వైజర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంటు జనార్థన్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ ప్రభావతి, శుభలేఖ, రాధ, సుష్మిత, హర్షిత, వీణా, భవాణి, తదితరులు పాల్గొన్నారు.



# దువ్వూరులో 76మిల్లి మీటర్లు వర్షం

దువ్వూరు, జూన్ 18, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోను చుట్టుప్రక్కల గ్రామాల్లోనూ సోమవారం రాత్రి 76మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ వర్షం వల్ల సేద్యపు భూములు పదును అయ్యాయని ఇక పొలం పనులు మొదలు పెట్టుకోవచ్చునని రైతులు తెలిపారు. అలాగే భారీ వర్షం కురవడంతో బోర్లలో కూడ నీటి మట్టం పెరుగుతుంది. దీంతో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఋతుపవణాలు ప్రారంభం కావడంతో మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగే అవకాశం ఉంది.



